# స్వచ్ఛతతోనే ఆరోగ్య సంరక్ష

## - ట్రాక్టర్ నగర్ సంస్థ డైరెక్టర్ పీపీ రావు

గార్లదిన్నె: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, స్వచ్ఛత పాటిస్తేనే ఆరోగ్యం సంరక్షణగా ఉంటుందని ట్రాక్టర్ నగర్ సంస్థ డైరెక్టర్ పీపీరావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ట్రాక్టర్‌నగర్‌లో స్వచ్ఛత భారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ డైరెక్టర్ పీపీ రావు పాల్గొన్నారు. మన చుట్టుకున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా స్వచ్ఛ భారత్ చేపట్టాలని తెలిపారు. స్వచ్ఛభారత్ చేపట్టి ఎక్కడ అపరిశుభ్రంగా లేకుండా చూడాల్సినబాధ్యత ఉందన్నారు.

శింగనమల : గ్రామీణ ప్రాంతంలో డెంగీ జ్వరాలపై మెడికల్ సిబ్బంది అవగాహన కల్పించి ఈ జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తరిమెల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్వర్ బాషా తెలిపారు. మంగళవారం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డెంగ్యూ దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్వర్‌బాషా అవగాహన కల్పించారు.

Andhra Jyoti, Wednesday, 17th May, 2017.